హైదరాబాద్ వార్త

పర్మిషన్ ఇచ్చి..
పట్టించుకోరు

- తనిఖీ లేకుండానే విద్యుత్ కనెక్షన్లకు అనుమతులు
- అడ్డగోలు వైరింగ్‌తో షాట్ సర్క్యూట్
- ప్రమాదాలు జరిగినపుపడే హడావిడి చేస్తున్న అధికారులు

హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: కేవలం "విద్యుత్ కనెక్షన్లు ఇస్తాం..ప్రతినెలా బిల్లులు తీసుకుంటాం" మిగతా విషయాలు మాకు సంబంధం లేదన్న చందంగా మారింది విద్యుత్ అధికారుల పరిస్థితి. ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడం..అక్కడ నామమాత్రపు మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది.ప్రతి సంవత్సరం లోడ్ చెక్ చేయాల్సిన లైన్ ఇన్‌స్పెక్టర్లు తమకేమీ పట్టనట్లుగా వ్యవహిస్తునందటంతో నిత్యం ఏదోఒకచోట ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.ఆయా భవనాల్లో నిర్మాణ సమయంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆమేరకు సామర్థ్యం గల కేబుళ్లను ఎంపిక చేయకపోవడం,ఒకేపిన్ నుంచి మూడు నాలుగు ఎలక్రానిక్ వస్తువులకు కనెక్షన్లు ఇస్తుండటం వల్ల కేబుళ్లు అధిక ఒత్తిడికి లోనై షార్ట్ సర్క్యూట్‌కు కారణమవుతున్నట్లు తెలుస్తుంది.

తనిఖీలు నామమాత్రమే.. గ్రేటర్‌లోని పలు భవనాల్లో 10ఏళ్ల క్రితం అప్పటిలోడ్‌కు అనుగుణంగా వేసిన విద్యుత్ తీగలనే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. విద్యుత్ తీగలు పాడైపోవడంతోపాటు అదనపులోడ్‌పడి తీగలు కాలిపోయే అవకాశాలున్నా..విద్యుత్‌శాఖ వాటిని పట్టించుకోవడం లేదు. నగరంలో జరిగే ప్రమాదాల్లో ఎక్కువగా లోడ్ పెరిగి షార్ట్‌సర్క్యూట్‌తో ప్రమాదాలు జరిగేందుకు కారణంగా నిలుస్తున్నాయని విద్యుత్‌రంగ నిపుణులు పేర్కొంటున్నారు. వ్యాపారం వాణిజ్య సంస్థల్లో ఇష్టానుసారంగా వైరింగ్ చేస్తున్నా..దాన్ని నియంత్రించాల్సి అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు. భవనాల్లో లెక్కకు మించి ఏసీలు, సర్వర్లు వినియోగిస్తూ విద్యుత్ ప్రమాదాలకు కారణమవుతున్నా.. వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కొత్తగా వందల సంఖ్యలో నిర్మిస్తున్న బహుళ అంతస్తులు, కమర్షియల్ కాంప్లెక్స్‌ల్లో వైరింగ్‌పై ఎలాంటి తనిఖీలు చేయకుండానే సర్టిఫికేట్లు జారీ చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏటా నగరంలో జరిగే విద్యుత్ ప్రమాదాల్లో 30శాతం ప్రమాదాలు షార్ట్ సర్క్యూట్ కారణంగానే జరుగుతున్నాయి. 50ఫీట్లకు పైగా బహుళ అంతస్తులు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న కంపెనీలకు హెచ్‌టీ విద్యుత్‌కనెక్షన్ ఇచ్చేందుకు సీఈఐజీ అప్రూవల్ సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.ఇతర కనెక్షన్లకు విద్యుత్‌శాఖ అధికారులే తనిఖీలు చేసి కనెక్షన్లు మంజూరు చేస్తుంటారు. ఈరెండింటా అడిగినంత చెల్లిస్తే తనిఖీలు చేయకుండానే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తుంటారనే ఆరోపణలు ఉన్నాయి.

పర్మిషన్ ఇలా..

విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలకు హెచ్‌టి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే ముందు విద్యు త్ తనిఖీశాఖ (సీఈఐజీ) నుంచి సర్టిఫికేట్ తీసుకో వాల్సి ఉంటుంది. సర్టిఫికేట్‌తోపాటు ఎంతలోడ్ విని యోగిస్తోరో తెలుపుతూ విద్యుత్‌శాఖకు దరఖాస్తు చేసుకుంటే డీఈ, ఏడీఈ, ఏఈ స్థాయి అధికారులు తనిఖీ చేయడంతో పాటు ఎస్టిమేషన్ రూపొందిస్తారు.

కబ్జాదారుల ఆట కట్టించేనా?

- కబ్జాలపై ఉక్కుపాదం మోపుతున్న ప్రభుత్వం
- జూలు విదులుస్తున్న పోలీసు, రెవెన్యూ యంత్రాంగం
- విలవిలలాడుతున్న కబ్జాదారులు
- సర్కారు చర్య సరైందేనంటున్న సామాన్య ప్రజలు

> ప్రభుత్వ స్థలాల కబ్జాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. కబ్జాదారులు బడా రాజకీయ నాయకులైనా, పారిశ్రామిక వేత్తలైనా, బిల్డర్లు అయినా, మాజీ మంత్రులైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు తగ్గేదేలే అంటూ రంగంలోకి దిగిపోతున్నారు. జేసీబీలు పెట్టి కబ్జాదారుల చెరలో ఉన్న సర్కారు భూములను విడిపిస్తున్నారు. సర్కారు స్థలంలో వెలిసిన బహుళ అంతస్థులను సైతం నేలమట్టం చేసేస్తున్నారు. కబ్జాదారులు అడ్డుకునేందుకు వచ్చినా ఎక్కడా రాజీ పడడం లేదు.

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : సర్కారు భూములైనా, ప్రైవేటు భూములైనా కబ్జాదారుల ఆట కట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అధికారులు ఇవ్వడంతో పోలీసు, రెవెన్యూ అధికారులు హుషారుగా విధులు నిర్వహిస్తున్నారు. కబ్జాదారులకు తమ పవర్ ఏపాటిదో రుచి చూపిస్తున్నారు. దీంతో కబ్జాదారులు విలవిలలాడుతున్నారు. సర్కారు భూము లని తెలిసినా ఎవరు అడ్డుకుంటారులే.. సర్కారులోని పెద్దల అండదండలు పుష్కలంగా ఉన్నాయిలే... అని ఇన్నాళ్లు ఎడాపెడా కబ్జాలకు తెరలేపిన భూకబ్జాదారులు ఇప్పుడు అధికారుల డేరింగ్ నిర్ణయాలతో భయకంపితలవుతున్నారు. కొత్త సర్కారు వచ్చి ఇంకా వంద రోజులైనా కాలేదు.. ఇంతలో ఎంత తేడా వచ్చిందంటూ... సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో మా ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో కబ్జాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేసినా స్పందించని అదే అధికారులు ఇప్పుడు తమంతట తామే కబ్జాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. పోలీసులు సైతం ఈ విషయంలో కన్నెర్ర చేస్తుండడంతో కబ్జాదారులు ఠారెత్తిపోతున్నారు. తాము ప్రజా ప్రతినిధులమని, ఎమ్మెల్యే అనుచరులమని మా జోలికి వస్తే మీ పదవులు ఊడుతాయంటూ ఇన్నాళ్లు పోలీసులు, రెవెన్యూ యంత్రాంగంపై దర్పం ప్రదర్శిం చిన వారందరూ ఇప్పుడు పిల్లులయ్యారు. పోలీసులు సైతం భూకబ్జాలు సివిల్ మ్యాటర్ అం టూ వదిలేయకుండా, అవసరమైతే కోర్టు అనుమతులు తీసుకొని కబ్జాదారుల భరతం పడుదు తున్నారు. పోలీసు ఉన్నతాధికారులు సైతం కబ్జాదారులకు అండగా నిలిచే పోలీసులపై సస్పె న్షన్ వేటు వేస్తుండడంతో లోకల్ పోలీసులు కబ్జాదారుల పట్ల కఠినంగానే వ్యవహరిస్తున్నారు.

భూముల ధరలు అమాంతంగా పెరుగడంతో రాజకీయ నాయకుల అనుచరులు, ఏకంగా మంత్రులు సైతం ప్రభుత్వ భూములు, చెరువులను చెరబడుతున్నారు. కబ్జాలు చేస్తే తక్కువ సమయంలో కోటీశ్వరులుగా మారే అవకాశం ఉండడంతో ఏ పనిలేని వారంతా ఈ కబ్జాల దందాకు ఎగబడుతున్నారు. వీరికి స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు అధికారులు వత్తాసు పలుకడంతో గత సర్కారు హయాంలో చెలరేగి పోయారు. ఇప్పుడు సర్కారు మారడంతో అధికారుల తీరులో కూడా మార్పు వచ్చింది. కబ్జాదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కబ్జాలన్నింటిని విడిపిస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జాలు చేయడం, సెటిల్‌మెంట్లు చేసుకోవాలంటూ అసలు భూ యజమానులపై ఒత్తిడి తీసుకు రావడం యధేచ్ఛగా జరిగింది. ఈ చోటా మోటా కబ్జాదారులకు రాజకీయ నాయకుల అండే ప్రధాన వనరుగా మారిపోయింది. పేదలు పైసా పైసా కూడబెట్టుకొని కొన్న స్థలాలపై దొంగ దాక్యుమెంట్లను సృష్టించుకొని కబ్జాదారులు దేగల్లా వాలిపోవడం, ఆ తరువాత స్థానిక ప్రజా ప్రతినిధులు, చోటా మోటా రాజకీయ నాయకులు చొరబడి సెటిల్ చేసుకోవాలంటూ ఉచిత సలహాలివ్వడం పరిపాటిగా మారిపోయింది. కాంగ్రెస్ సర్కారు వచ్చాకా ఈ తతంగానికి కాస్త బ్రేక్ పడినట్లు కనిపిస్తుంది. గురువారం ఏకంగా మాజీ మంత్రి మల్లారెడ్డి అల్లుడు, ఎమ్మెల్యే కబ్జాలను సైతం కూల్చివేయడంతో ఇతర కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఈ ఘటనలతో కబ్జాదారులు, వారికి అండగా నిలుస్తున్న ప్రజా ప్రతినిధులు సైతం కాస్త వెనుకడుగు వేస్తున్నారు.

సర్కారు చర్య సరైందే అంటున్న సామాన్యులు

ఇటీవల భూకబ్జాదారులపై తెలంగాణ సర్కారు తీసుకుంటున్న చర్య సరైందే అంటూ సామాన్య ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వందల కోట్ల విలువ చేసే సర్కారు భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపిస్తున్న తీరు పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో ఉన్న చెరువులు కబ్జాలతోనే కనుమరుగయ్యాయి. ఇంకా కబ్జాలకు గురవుతున్న వాటికి విముక్తి కల్పించి, భూగర్భ నీటి మట్టం పడిపోకుండా చూసే చెరువులకు పూర్వ వైభవం తీసుకు రావాలని ప్రకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ భూముల కబ్జాల పట్ల సైతం మరింత కఠినంగా వ్యవహరించి భావి పౌరుల ఉపయోగం కోసం కేటాయించాల్సిన అవసరం ఉంది. కబ్జాల విషయంలో పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం స్పందిస్తున్న తీరు పట్ల సాధారణ ప్రజలు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు.

రామకృష్ణ నగర్ హరిహర క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు

3లో

కీసర గుట్టలో మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం పూజలు నిర్వహిస్తున్న మహిళలు

దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

శివోహం

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త: శివనామస్మరణతో భాగ్యనగరం మార్మోగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం నగరంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. భక్తుల రాకతో శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. ఆలయాల్లో శివనామస్మరణ మార్మోగింది. శుక్రవారం ఉదయం నుంచే భక్తులు స్వామి వారికి అభిషేకాలు, శివారాధనలు, బిల్వార్చన ప్రతిపూజలు చేశారు. కీసరగుట్ట భక్తజన క్షేత్రంగా మారింది. కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి, మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయాలు ప్రత్యే క పూజలతో కళకళలా డాయి. శివరాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న నగరవాసులు శుక్రవారం రాత్రి జాగరణ చేస్తూ సరదాగా ఎన్టీఆర్ మార్గ్, ట్యాంక్ బండ్, ఐమాక్స్, లుంబినిపార్కు, ఎన్టీఆర్ గార్డెన్, నెక్లెస్ రోడ్డు వైపు పెద్దఎత్తున తరలివరా వడంతో ఆ ప్రాంతం అంతా సందడిగా కనిపించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.

2 రోజులు నీళ్లు బంద్

నగరవాసులకు బిగ్ అలర్ట్

> హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు సరిగా సంసిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. ఇప్పటికే నీటి ట్యాంకర్ డెలివరీలు ఆలస్యం కావడం, బుకింగ్‌లలో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. కొన్ని కాలనీలు, ముఖ్యంగా ఐటీ కారిడార్ సమీపంలో ఉన్నవారు మున్సిపల్ నీటి సరఫరా, ట్యాంకర్ డెలివరీపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాలకు క్రమం తప్పకుండా నీరు అందుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో సరైన తాగు నీరు అందడం లేదు. దీనివల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం వస్తోంది. ప్రస్తుతం నగరంలో రోజుకు 565 మిలియన్ గ్యాలన్లు సరఫరా చేస్తోంది.

హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : ఎండా కాలం మొదలైపోయింది. నీటి ఎద్దడి కూడా మొదలవుతోంది. ఇక నగరంలోని కొన్ని ప్రాం తాల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. నగరంలో రోజు విడిచి రోజు నీటి సరఫరా అవుతుంది. చాలా ఇళ్లల్లో ఇప్పుడే బోర్లలో నీరు అడుగంటిపోతోంది. దీని వల్ల నీటి కొరత సమస్య ఏర్పడు తోంది. నీటి సరఫరాకు అలవాటు పడిన నగరవాసు లకు ప్రస్తుతం జలాశయాల నీటి మట్టం తగ్గముఖం పట్టడంతో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రాథమిక నీటి వనరులు, దాని రిజర్వాయర్ల నీటి మట్టం తగ్గిపోతున్నాయి. అయితే తగినంత వర్షపు నీటి సంరక్షణ ప్రయ త్నాల కారణంగా భూగర్భజలాలు తక్కువగా ఉన్నా యి. వేసవి నెలలు సమీపిస్తున్న కొద్దీ నగరలో నీటి



వనరుల సుస్థిరత ముప్పు పొంచి ఉండడంతో మున్ముందు సవాళ్లను ఎదుర్కొంటుందనిభావిస్తున్నారు.

రెండ్రోజులు నీళ్లు బంద్..

నగరవాసులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి సివరేజ్ బోర్డు ఓ ప్రకటన జారీ చేసింది. ఈనెల 9, 10వ తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాలకు నీటి సరఫరా నిలిపేస్తున్నామని ఆ ప్రకటన సారాంశం. ఉస్మాన్ సాగర్, హకీంపేట మధ్య జరుగుతున్న నీటి పైపుల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 12 గంటల వరకు పలు ప్రాంతా లకు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోనుంది.

ఎఫెక్ట్ అయ్యే ప్రాంతాలివే..

విజయనగర్ కాలనీ, హుమాయూన్ నగర్, కాకతీ యనగర్, సయ్యద్‌నగర్, బజార్ గార్డ్, ఎసీ గార్డ్స్, రెడ్‌హిల్స్, ఇన్‌కమ్ టాక్స్ ఏరియా, సెక్రటేరియట్, సిఐబి క్వార్టర్స్, ఇందిరానగర్, బిజెఆర్‌కాలనీ, అడ్వకేట్ కాలనీ, హిల్స్ కాలనీ, గోకుల్ నగర్, నాంపల్లి రైల్వే స్టేషన్, జంగం బస్తీ, అసెంబ్లీ, ఖైరతాబాద్, మల్లేపల్లి, విజయ నగర్‌కాలనీ, లక్డీకాపూల్, సీతారాం బాగ్, గన్

మిగతా సిటీ 3వ పేజీలో

ఎండలు మండుతున్నాయ్..

వాహనాలు జాగ్రత్త ✪ ఇంజన్‌లో మంటలతో కాలిపోతున్న కార్లు, బైక్‌లు

తగిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర నష్టాలు ✪ వాహనాలపట్ల కనీస జాగ్రత్తలు అవసరం

హైదరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త: భానుడు రోజురోజుకూ మరింత ఉగ్రరూపం దాల్చుతున్నాడు. జనం ఎండ నుంచి రక్షణ కోసం అనేక జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. జీవితంలో భాగమైన వాహనాలను మాత్రం అంతగా పటించుకోవడం లేదు. తాజాగా నడుస్తున్న కారులో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంఘటన సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. మాసబ్‌ట్యాంక్‌నుంచి లక్డీకపూల్ వెళ్తుండగా కారులో ఒక్కసారిగా మంటలు రావడంతో డ్రైవర్ కారును రోడ్డుపై వదిలేసి కారు దిగి ప్రాణాలు కాపాడుతున్నాడు. తృటిలో ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకు న్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రక్షణ లేకుంటే తడిసి తుప్పుపడతాయి. ఎండాకాలం లోనూ సమస్యలు తలెత్తు తాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆర్థిక నష్టాలతో పాటు ప్రమాదాలకు గురయ్యేఅవకాశం ఉటుంది. ఇటీవల రోడ్లపై వాహనాలు తగలబడుతుం డటం, ఈఘటనలు వరు సగా చోటు చేసుకుంటన్న ఈనేపథ్యంలో వేసవిలో వాహనదారుల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.

పెట్రోల్ ఆపివేయాలి.. ద్విచక్ర వాహనాన్ని నిలిపినప్పుడు తప్పనిసరిగా పెట్రోల్ ఆఫ్ చేయాలి. లేకపోతే పెట్రోల్ ఓవర్‌ఫ్లో అవుతుంది. ఇంజన్ నుంచి బయటకు లీకైతే కొద్ది దూరం వెళ్ళాక ఇంజన్ వేడికి మంటలు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. ఓవర్ ఫ్లో అయితే అందులో అయిల్ పూర్తిగా అవిరయ్యే వరకు బండి స్టార్ట్ కాదు. పెట్రోల్ బంకుల్లో ఎండాకాలం ఫుల్‌ట్యాంక్ పెట్రోల్ పోయించకూడదు. చాలావరకు ఆవిరైపోతుంది. అవసరం మేర పెట్రోల్ పోయించుకోవటం మంచింది.

విశ్రాంతి అవసరమే.. ఎండలో కాస్త తిరిగొస్తే ఏ చెట్టు నీడనో, ఇంట్లోనో కాస్త విశ్రాంతి తీసుకుంటాం. బండికి కూడా విశ్రాంతి అవసరమే. సాధారణ రోజుల్లో కన్నా వేసవిలో ఇంజన్ వేడెక్కుతుంది. ఈ సమయంలో ప్రతి 30కి.మీలకు ఒకసారి బండిని ఆపి ప్రయానిస్తే మేలు. కనీసం అయిదు నిమిషాలు ఆపి తిరిగి ప్రయాణం చేస్తే మంచిది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ద్విచక్రవాహనాలపై ప్రయాణించక పోవడమే మేలు. హెల్మెంట్ వాడితే ఎండనుంచి కూడా రక్షణ లభిస్తుంది.

టైర్లు ట్యూబ్‌లు చెక్ చేసుకోవాలి..

తీవ్రమైన ఎండలో ప్రయాణిస్తుంటే వేడివల్ల ట్యూట్ పలిగి పోయే ప్రమాదం ఉంది. వాహనం వేగంలో ఉంటే తీవ్రగా యాలపాలయ్యే అవకాశం ఉంటుంది. ఎక్కువ పంక్చర్లు అయిన ట్యూబ్‌లను తొలగించకపోతే మళ్ళీమళ్లీ గాలిపోతుంది.కాబట్టి కొత్త ట్యూబ్‌లు వేసుకోవడం అవసరం. ఎండల వల్ల టైర్లలోనూ గాలి తగ్గే అవకాశం ఉటుంది. ఎప్పటికప్పుడు గాలిని చూసుకోవాలి.

ఎండలో నిలిపితే ఎన్నో నష్టాలు.. ద్విచక్రవాహనాలు కార్లను మండే ఎండలో నిలపకూడదు. వీలైనంత వరకు నీడలోనే నిలపాలి. వాహనంపై రక్షణగా ఏదైనా కప్పాలి. లేదంటే వాహనం వేడేక్కడంతో పాటు రంగుపోయే ప్రమాదం ఉంటుంది. ద్విచక్రవాహనాలు పక్క స్టాండ్ చేసి నిలిపితే.. సూర్యకిర ణాలు బండికి ఒకవైపు తగలటం వల్ల రంగు ఒకవైపు వెలిసిపోతుంది. మరోవైపు రంగు అలానే ఉంటుంది. ద్విచక్ర వాహనాన్ని ఎండలో నిలిపి తే మళ్లీ దానిపై కూర్చోవడం కష్టమే.

ఇలా చేస్తే మంచింది.. దూర ప్రాంతాలకు ప్రయాణించాల్సి ఉంటే ఉదయం ఎండకరాకముందే వెళ్ళాలి లేదా సాయంత్రం అయిదుగంటల తర్వాత బయలుదేరితే మంచింది. ఉష్ణోగ్రత 42దాటితే కార్ల విషయం లో మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేదంటే రేడియేటర్ ఏసీలలో సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. గ్యాస్ కిట్‌ద్వారా నడిచే వాహనాల్లో అయితే కిట్‌పై తెల్లని వస్త్రం లేదా గోనెసంచి కప్పటం ఉత్తమం. గ్యాస్ లీకేజీ ఉంటే వేసవిలో మరింత జాగ్రత్తగా ఉండాలి. కార్లలో కూలెంట్ స్థాయిని సరిచూసుకోవాలి. లేదుంటే రేడియేటర్ చుట్టుపక్కల వ్యర్థాలు ఉంటే మంటలు వచ్చి వహనాలు కాలిపోయే ప్రమాదముంది.

కనీస జాగ్రత్తలు తప్పనిసరి.. వేసవిలో వాహనచోదకులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచింది. కార్లలో వైరింగ్ లోపాలు వల్లనే ఎండవేడిమికి నిప్పు రాజేసుకుని చెలరేగి కాలిపోతున్న సంఘటనలు ఇటీవల చాలాచూశాం. వాహనం ఇంజన్ స్థాయి మంచి వేడి పెరిగేలా నడపటం కూడా ఇందుకు దారి తీస్తుంది. వేసవిలో ద్విచక్రవాహనాలు 50.కి.మీ వేగానికి మించకుండా.. కార్లయితే 100కి.మీ వేగం లోపలే ఉండేలా నడపటం ఉత్తమం.

అత్తాపూర్ డివిజన్‌లో జరిగిన శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

శివరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త : మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అత్తాపూర్ డివిజన్‌లోని శివాలయంలో జరిగిన శ్రీ శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్నారు. శ్రీ పరమ శివునికి వారు ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు.

గౌరి శంకర్ శివాలయంలో పూజలు చేసిన హైకోర్టు జెడ్జీ నంద

కంటోన్మెంట్, మార్చి 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ స్టేషన్ మనోహర్ థియేటర్ సమీపంలోని శ్రీ గౌరి శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. అలయ పౌండర్ శ్రావన్ ముదిరాజ్ అధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు హై కోర్టు జెడ్జీ నంద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందికంటి రవి, బిఆర్ఎస్ నేత రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ కిందపడి హెల్పర్ మృతి

గచ్చిబౌలి, మార్చి 8 ప్రభాతవార్త: వాటర్ ట్యాంకర్ కిందపడి సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సాకు చెందిన రమేష్ బేహ్రా(43) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ ఏబ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో రమేష్ బెహ్రా హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. శుక్ర వారం మద్యాహ్నం 3గంటల పరిధిలో శ్రీరాంనగర్ సిబ్లాక్ వద్ద సైకిల్ మీద వెళ్తున్న రమేష్ బేహ్రా అదే దారిలో వెళ్తున్న వాటర్ ట్యాంకర్ వెనక చక్రాల కింద ప్రమాదవ శాత్తు పడిపోయాడు. వాటర్ ట్యాంకర్ వెనక చక్రాలు రమేష్ బేహ్రా తలపై నుంచి వెళ్లడంతో తల చిద్రమై అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడు రమేష్ బేహ్రాకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారని పోలీసులు తెలిపారు.

సంఘటనా స్థలిలో రమేష్ బేహ్రా మృతదేహం

మహిళా దినోత్సవ వేడుకల్లో నటి కుషితా కల్లపు, డాక్టర్లు

మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం దృఢంగా ఉంటుంది

సినీనటి కుషితా

గచ్చిబౌలి, మార్చి 8 ప్రభాతవార్త: నేటి సమాజంలో మహిళలు దృడంగా ఉంటేనే సమాజం దృడంగా ఉంటుందని సినీనటి కుషితా కల్లపు అన్నారు.

మిగతా సిటీ 3వ పేజీలో

శివనామ స్మరణలో మహానగరం

ఎమ్మెల్యే మాధవరంను సన్మానిస్తున్న సభ్యులు, బోయిన్‌పల్లి శివాలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, రెజిమెంటల్ బజార్ సంతోషి మాత ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

ఆలయంలో శివనామ స్మరణ చేస్తున్న బండి రమేష్, శివలింగానికి అభిషేకం చేస్తున్న మేయర్ దంపతులు, శివయ్య సేవలో డిప్యూటి మేయర్

ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కె.పి. విశాల్‌గౌడ్, శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి,బిజెపి నాయకులు

భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

ఖైరతాబాద్.. 'మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని స్థానికంగా ఉన్నటువంటి దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. శుక్రవారం తెల్లవారు జాము నుండే ఉపవాస దీక్షలో ఉన్నటువంటి భక్తులు స్థానికంగా ఉన్నటువంటి దేవాలయాలలో బారులు తీరారు. ఈ మేరకు దేవాల యాల నిర్వాహకులు కూడా వచ్చిన భక్తులకు తీర్థప్ర సాదా లు అందించారు. బస్తీల, కాలనీలలో ఉన్నటువంటి ఆల యాలు ఈ విధంగా భక్తులతో ఒక్కసారిగా కిటకిటలా డా యి. భక్తులు కుటుంబసమేతంగా వచ్చి పసుపు, కుంక మ, పువ్వులతో అర్చనలు చేయించుకుని తమ కుటుం బాలు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ని వేడుకున్నారు.

కూకట్‌పల్లి సర్కిల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ.. కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మహాశివరాత్రి పర్వదిన శుభసందర్భంగా పలు దేవాలయాల్లో ప్రతే్యక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి కెపిహెచ్‌బి కాలనీ మూసాపేట్ ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ ఫేస్2లో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాల యాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, ఐలయ్యగౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు కెపిహెచ్‌బి కాలనీ.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లిలోని పాత శివాలయం, ఏవిబిపురం, మూసాపేట నియోజక వర్గంలోని వివిధ శివాలయాలలో కూకట్‌పల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్, మేకల రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

కంటోన్మెంట్.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం బోయిన్‌పల్లి సీతారామ్ పూర్ ధర్జీ బస్తీ పరిసర ప్రాంతాల్లోని శివాలయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంనప్రతాప్ పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివుడిని దర్శించుకొని ప్రత్యే క పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, జంపన విద్యావతి, నాయకులు శంకరయ్య గౌడ్, సుధాకర్, రాయల కిషన్, కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పరమేశ్వరుడిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : కొంతం దీపిక

పరమేశ్వరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆ స్వామి వారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని రెజిమెంటల్ బజార్ లోని శ్రీ కాశి విశ్వనాథ స్వామి, సంతోషిమాత దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్ గౌడ్, చైర్మన్ అజయ్ కుమార్, ధర్మకర్తలు రాంమోహన్‌లు పాల్గొన్నారు.

నిజాంపేట్.. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ దగ్గర సాయిబాబా ఆలయం నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన శివాలయంలో ఆలయ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శివ లింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు సబిత జలంధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటి మేయర్

నిజాంపేట్.. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ నిజాంపేట్ 30వ డివిజన్ మంజీర వాటర్ ట్యాంక్ దగ్గర సాయిబాబా ఆల యం ఏర్పాటు చేసిన శివాలయంలో కోలన్ సురేందర్‌రెడ్డి వ్యవస్థాపకులు, ఆలయ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన మహాశివరాత్రి మహోత్సవ వేడుకల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని శివయ్యకు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోలన్ రాజశేఖ ర్‌రెడ్డి, కోలన్ చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌గౌడ్ పాల్గొన్నారు.

పేట్ బషీరాబాద్.. మహాశివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలలో శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమశివుని కోలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

అంగడిపేటలో.. 132 జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, జైపాల్‌గౌడ్, అనిల్‌గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్యనేత, నరేందర్‌రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేట్ బషీరాబాద్.. మహాశివరాత్రి సందర్భంగా కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు శివాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు, ఆలయ కమిటీల వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉల్చి వెంకటేష్, జిల్లా రమేశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ జోషి, ప్రవీణ్ కుమార్ జోషి, శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

మహాశివునికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

పేట్ బషీరాబాద్.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని రైతు బజార్ వద్ద గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొలువై ఉన్న భోలా శంకరుడికి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే, బీజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ఆ మహాశివుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు కూన జై కుమార్‌గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

అల్వాల్.. మహా శివరాత్రిని పురస్కరించుకుని భక్తులు ఆల యాలకు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే నీలకంఠుడి దర్శనం కోసం బారులు తీరారు. దేవుని అల్వాల్‌లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వరాలయంలో రాజకీ య ప్రముఖులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పూజా కార్య క్రమాలులో పాలు పంచుకున్నారు. వెస్ట్ వెంకటాపురం, సుభాష్‌నగర్, మచ్చబొల్లారం ప్రాంతాలులో కొలువుతీరి ఉన్న ఆలయాలు శివనామ స్మరణలుతో మారుమోగాయి.

రాజేంద్రనగర్‌లో వైభవంగా శివరాత్రి మహోత్సవాలు

మైలార్‌దేవ్‌పల్లి.. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో శుక్రవారం శ్రీ శివరాత్రి మహోత్స వాలు అత్యంత వైభవంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా దేవాలయాల కమిటి ప్రతినిధులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు.కాగా అత్తాపూర్,కిస్మత్‌పూర్ ప్రాం తాలలో జరిగిన శ్రీ శివరాత్రి మహోత్స వాలలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోక ల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని శ్రీ పరమ శివునికి ప్రత్యేక పూజలు జరిపారు.

లక్ష్మీగణపతి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

చిక్కడపల్లి.. ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లో శ్రీ లక్ష్మీగణపతి దేవాల యంలో మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆలయం ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయిం ట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, ఆలయం మాజీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు.

కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్

తార్నాక.. మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్క రించుకొని కీసర గుట్టలోని ప్రముఖ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి దర్శించుకొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి రోజు శివుడి ఆరధ నకు అత్యున్నతమైన రోజు అని దేవదేవుడి ఆశీర్వాదం అందరిపై ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు వారుచెప్పారు.

పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

కీసర గుట్ట రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

అభిశేకం చేస్తున్న కార్పొరేటర్ పన్నాల

మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో అభిషేకం చేస్తున్న సేనా అధ్యక్షులు ఎన్ఆర్.లక్ష్మన్‌రావు గుప్త

మల్లాపూర్‌లోని నందీశ్వరాలయంలో శివుడికి అభిషేకం చేసిన కార్పొరేటర్ పన్నాల

నాచారం.. మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరిం చుకొని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మల్లాపూర్‌లోని నందీశ్వరాలయంలో శివుడికి అభిషేకం చేశారు. స్వామి అనుగ్రహంతో ప్రజలందరు సుఖసం తోషాలతో ఉండాలని భవగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గడ్డమీది శ్రీహరి గౌడ్, పిఆర్.నాగరాజు, తోట న వీన్ గౌడ్, కె.రాజేష్, రాములు తధితరులు పాల్గొన్నారు.

బేగంబజార్.. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని నగరంలోని పలు శివాలయాలల్లో భక్తులు తెల్ల వారు జామునుంచే బారులు తీర్చి ఆలయాలల్లో శివలిం గాలకు అభిషేకాలు చేశారు.నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లోని శివాలయంలో శివలింగానికి రుద్రాభిషేకం, పాలాభిషేకం తదితర పూజలను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్, మంజుల,కిరణ్,అస్మిత్,నీలేష్,దిక్షాత,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.కాగా చారిత్రాత్మ కమైన పురానాపూల్ శివాలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు తరలి వచ్చి అభిషేకాలు చేశారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానస ప్రశాంతత లభిస్తుంది: మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

చిక్కడపల్లి.. ఆధ్యాత్మిక చింతనతోనే మానస ప్రశాంతత లభిస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరించుకుని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని శివాలయం వద్ద యోచన స్వచ్ఛంద సంస్థ అధినేత జానకీ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పండ్లను అందించారు.

అన్నిరంగాల్లో మహిళలు రాణించాలి

సిఎస్ డాక్టర్ వరలక్ష్మి నరాల

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జా తీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా(ఐసిఎస్) హైదరాబాద్ చాప్టర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా డాక్టర్ వరలక్ష్మి నరాల పాల్గొని మహిళా సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి నరాల మాట్లాడుతూ, మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో మహిళలు రాణించాలన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా మెంబర్ అయిన నన్ను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కన్సల్టెటివ్ కమిటీకి సభ్యురాలిగా నియమించిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. విజ్జు లత, ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణగుప్త, మెంబర్స్ వెంకటరమణ, మహదేవ్ లలితాదేవి, శిల్పాబంగ్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికశోభతో సంగమేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, మార్చి 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మా దాయశాఖ వారి నిర్వహణలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న మహామాన్విత శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి బ్రహోత్స వాలు ఆధ్యాత్మికశోభతో అంగరంగ వైభవంగా జరిగాయి.6న ఆలయ సంప్రదాయానుసారం కన్నులపండువగా ప్రారంభమైన మహాశివ రాత్రి, పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు గణపతిపూజ, పుణ్యా హవా చనం, ఋత్విగ్వరణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసం అనంతరం యాగశాల ప్రవేశం, సోమ కుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, మూలమం త్ర, మూర్తి మంత్ర హోమములు, ధ్వజాధిహోమం, ధ్వజారోహణం, భేరి పూజ, తాడ నం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం, నివేదన ఇత్యాధి కార్యక్ర మాలను వేదపండితులు, అర్చకస్వాములు మంత్రోచ్చారణలతో దివ్యంగా జరుపబడ్డాయి.

ఘనంగా మహాశివరాత్రి పర్వదినం

కుత్బుల్లాపూర్, మార్చి 8 ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినం కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తజన సందోహం మధ్య కోలాహాంలో నిర్వహించారు. ఆయా శివాలయాలకు భక్తులు ఉదయం ఐదు గంటలనుండే దర్శనానికి ప్రారంభమయ్యారు. చింతల్ డివిజన్ రంగానగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి వేడుకల సందర్భంగా ఉదయం నుండే భక్తలసందడి నెలకొంది. రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రారంభిం చారు. నిర్వాహకులు బండరు వరప్రసాద్‌గుప్తా, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, సతీష్, పద్మజారెడ్డి, శాంత, అనంతరావు, రామకృష్ణ, ఎల్లప్ప, సదానంద్, సరోజల ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లను ఘనగా నిర్వహించి భక్తులకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్ర వారం రాత్రి స్వామివారికళ్యా ణం భక్తజనసందోహం మధ్య నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

చింతల్ రంగానగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆభిషేకం చేస్తున్న బండారు వరప్రసాద్ గుప్తా దంపతులు

మానిఖ్యనగర్‌లోని కాశీ విశ్వేశ్వరాలయంలో.. కుత్బుల్లాపూర్ డివిజన్ మానిఖ్యనగర్‌లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహిం చిన శివరాత్రి ఉత్సవాలకు స్థానిక మాజీకార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, బోలోజు కిశోర్‌చారి, సంక్షేమ సంఘ నాయకులు మహేష్, ఖలీల్, రమేశ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

గండిపేట మండలంలో వైభవంగా శివరాత్రి వేడుకలు

నార్సింగిలో శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు, బండ్లగూడలో శివలింగానికి పూజలు

నార్సింగి, మార్చి 8 ప్రభాతవార్త : గండిపేట మండంలో హిందువులు అత్యంత భక్తి,శ్రద్ధల మధ్యన జరుపుకునే "శివరాత్రి" వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధుల్లో ఉన్న శివాలయాలన్నీ వేలాది మంది భక్తజనులతో కిటకిటలాడాయి. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 9.గంటల వరకు భక్తులు శివలింగాలకు జల, పాల, పళ్ల,ఆకుల అభిషేకాలు చేసేందుకు ఎగబడ్డారు. వేద పం డితుల మంత్రోచ్చరణల మధ్య సాంప్రదాయ బద్ధంగా పూ జారులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు భక్తుల తాకిడిని ముందుగానే అంచన వేసి భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేసిన భక్తజ నమంతా సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆలయాల వద్దకు వచ్చి పళ్లు తిని, ఇతరులకు పంచిపెట్టి ఆనందపరవశుల య్యారు. కిస్మత్‌పూర్‌లోని శ్రీకృష్ణ ఆలయం, బండ్లగూడలోని కాళీమందిర్, హైదర్షాకోట్‌లోని విజయగణపతి ఆలయం, గంధంగూడలోని జ్ఞాన వేంకటేశ్వరాలయం, మణికొండ, పుప్పా లగూడలోని శివాలయాలు, ఖానాపూర్ రాజన్న గుట్టల వద్ద పెద్ద ఎత్తున భక్తజనులు పూజలు నిర్వహించారు. బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, శ్రీలత సురేష్‌గౌడ్, లతా ప్రేమ్‌గౌడ్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నేత గొల్ల స్వరూప నాగేష్ యాదవ్, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, విజిత ప్రశాంత్ యాదవ్, ఉషా రాణి, కిరణ్, అమరేందర్‌రెడ్డి, యాదమ్మ తదితరులు, మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు శివరాత్రి వేడుకల్లో పాల్గొని తరించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య పనుల కార్మికులను శాలువ కప్పి సన్మానిస్తున్న తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్

ఘాన్సీబజార్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చార్మినార్, మార్చి 8, ప్రభాతవార్త: తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో శుక్రవారం పాతబస్తీ ఘాన్సీ బజార్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్స వం ఘనంగా జరిగింది.పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియం రహదారి వద్ద పాతబస్తీలో పని చేస్తున్న జిహెచ్ఎంసి పారిశుద్ధ్య పనుల కార్మికులను తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.కార్యక్రమంలో పలువురు తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

టిపిసిసి అధికార ప్రతినిధి డా.సృతం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 8, ప్రభాతవార్త : మేడ్చల్‌లోని కండ్లకోయలో శనివారం సాయం త్రం 4 గంటలకు జరగనున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థాయి బహిరంగ సభకు కూకట్‌పల్లి నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఐటిపార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నందున కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూలతో అభిషేకం

బేగంపేట మార్చి 8,ప్రభా తవార్త: మహాశివరా త్రి పర్వ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని బేగంపేట డివిజన్ పరిధి లోని శివాలయాలు ప్రత్యే కంగా ముస్తాబయ్యాయి. దేవాలయాలను వివిధ రకాలైన పూలతో అందంగా అలంకరించారు.ప్రత్యేక కార్యక్రమాలతో ఆలయాల్లో జాగరణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు.ఉదయం నుంచి శివాలయాలకు భక్తు లు పెద్ద సంఖ్యలో పోటెత్తారు.బేగంపేట డివిజన్ ప్రకాశం నగర్ లోని శ్రీరామ లింగేశ్వర దేవస్థానంలో అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, లింగోద్భవ పూజలు,శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమం ఆలయ ఈఓ విఠలయ్య ఆధ్వర్యంలో అర్చకులు మఠం సదాశివుడు నిర్వహించారు.దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసారు.పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.భక్తులకు తీర్థ, ప్రసాదాల వ

డిఎస్సీతో పాటు టెట్ కూడా నిర్వహించాలి

ఈనెల 11న ఛలో హైదరాబాద్ : ఆర్.కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, నీలం వెంకటేష్, నందగోపాల్

హైదరాబాద్, ఫిబ్రవరి 8,ప్రభాతవార్త: డిఎస్సీతోపాటు టెట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న ఛలో హైదరాబాద్ పేరుతో ఆందోళన కార్యక్రమం చేపట్టి ఇందిరాపార్క్‌లో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో నిరుద్యోగ జాక్ చైర్మన్ నీలం వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ మనరాష్ట్రంలో గతంలో డిఎస్సీతోపాటు టెట్ నిర్వహించేవారని పక్కరాష్ట్రాలైన కర్నాటక, ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్‌లలో డిఎస్సీతోపాటు టెట్ వేశారన్నారు. టెట్ పాస్‌కాకుండా టీచర్ పోస్టు రాయడానికి అర్హత రాదని టెట్ డిఎస్సీ నోటిపికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటని ప్రశ్నించారు. గతటెట్‌లో 10శాతం మంది మాత్రమే పాసయ్యారని 90శాతంమంది ఫెయిలయ్యారన్నారు. బిఈడీ, డిఈడీ పాసైన వారు 7లక్షల మంది ఉన్నారని అందులో టెట్‌పాసైన వారు కేవలం 3లక్షలమందే ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్, రాజేందర్, నందగోపాల్, జయంతి పాల్గొన్నారు.

శివ మార్కండేయ స్వామి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు

ఆలయ కమిటీ చైర్మెన్ గూడె రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు

పూజలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కార్పొరేటర్లు

కుత్బుల్లాపూర్, మార్చి 8 ప్రభాతవార్త : గాజులరామారం రోడ్డులోని శ్రీరామ్‌నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ శివ మార్కండేయ స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఆలయ కమిటీ వ్యవస్థాపకులు, చైర్మెన్ గూడె రాజశేఖర్ నాయకత్వంలో మహా శివరాత్రి పర్వది నాన్ని పురస్కరించుకుని చేసిన ఏర్పాట్లతో భక్తజన సందోహంతో కిటకిటలాడింది. మహాశివరాత్రి వేడుకలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణలతో పాటు టిఆర్ఎస్ అధ్యక్షులు, రుద్ర అశోక్, పోలె శ్రీకాంత్,పుప్పాల బాస్కర్, వేణుయాదవ్ సల్లంగుల మల్లేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ గూడె రాజశేఖర్ నాయత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు వివేకానంద్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా శ్రీ శివ మార్కండేయ ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహిస్తున్న చైర్మెన్ గూడె రాజశేఖర్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మెన్ గూడె రాజశేఖర్ మాట్లాడుతూ ఆలయంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు భక్తులసంఖ్య నానాటికి పెరుగుతుందని దానికి అనుగుణంగా ప్రభుత్వపరంగా సహాయ, సహకారాలను అందించాలని విజ్ఞప్తిచేశారు.

40వ రోజుకు చేరుకున్న స్వామివివేకానందనగర్ బస్తీ వాసుల ఆందోళన

దీక్షలను విరమింపచేసిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 8 ప్రభాతవార్త: గత కొన్ని రోజులుగా ఇళ్ళు కూల్చివేసిన స్థానంలో నూతనంగా నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరాహారదీక్షలు చేస్తున్న గాంధీనగర్ డివిజన్‌లోని స్వామివివేకానందనగర్ బస్తీవాసుల ఆందోళనలు శుక్రవారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. బస్తీ కార్యనిర్వాహక కార్యదర్శి వడ్డపల్లి ఆనంద్‌రావు ఆధ్వర్యంలో దీక్షలకు మద్దతు పలికారు. బిజెపి ఓబీసీ మోర్చ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గసభ్యులు(సోషల్ మీడియా) దోనేటి సత్యం, లక్ష్మినారాయణ(బంటి), రామకృష్ణ, బిజెవైఎం నేతలు డేవిడ్, ప్రశాంత్, సంపత్‌యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్‌గుప్త దీక్షలకు మద్దతు పలికారు. దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిబిఎఫ్ నాయకులు పులి నవీన్‌కుమార్, ఎం.బి.కృష్ణ, జ్ఞానేశ్వర్, వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

కార్పొన్ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్

ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌ను సన్మానిస్తున్న బస్తీ వాసులు.

మెహిదీపట్నం, మార్చి 8, ప్రభాతవార్త : కార్పొన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ తెలిపారు. బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్పొన్ డివిజన్ పరిధిలోని హీరానగర్, అల్లూరి సీతారామరాజునగర్‌లలో డ్రైనేజీ పనుల అభివృద్ధి కోసం రూ.6 కోట్ల నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించడంతో శుక్రవారం స్థానిక మజ్లిస్ పార్టీ నాయకులు గోదా వెంకటేష్ ఆధ్వర్యంలో బస్తీల వాసులు ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రోడ్లను అన్ని విదాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. సన్మానించిన వారిలో బస్తీ వాసులు నాగరాజు, వీరస్వామి, శ్రీనివాసచారి, వెంకటగిరి, రాజులు ఉన్నారు.

అక్రమాలకు అడ్డుతగులుతున్నారనే అక్కసు

మీడియా సమావేశంలో మాట్లాడతున్న నేతలు

అల్వాల్, మార్చి 8 ప్రభాతవార్త: సమర్థవంతమైన అధికారిగా పేరున్న అల్వాల్ డిసిపై బిఆర్ఎస్ నేతలు బురద జల్లుతున్నారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. శుక్రవారం అల్వాల్‌లో పట్టణ కాంగ్రెస్ కమిటి మీడియా సమావేశం నిర్వహించారు. సీనియర్ నేతలు సిఎల్ యాదగిరి, అశోక్‌రెడ్డి, మల్లిఖార్జున్, నర్సింగ్, జి.రాజు తదితరులు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తీరుతో పాటుగా ఢిల్లీ పరమేష్‌పై విరుచుకు పడ్డారు. బిఆర్ఎస్ అక్రమాలకు డిసి శ్రీనివాస్ రెడ్డి అడ్డుకట్ట వేయడంతోనే ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. విధులలో ఉన్న డిసిని కార్యాలయంలోకి వెళ్ళకుండా అడ్డుకోవడం, ఎమ్మెల్యే నీ సంగతి చూస్తానని బెదిరించడం ఎంత వరకు సమంజసమన్నారు. దళిత నేతలను ఉద్యమకారుడు అని చెప్పుకునే పరమేష్ బాగోతం ఎవరికి తెలియదని తెలిపారు. ఈ సమావేశంలో నేతలు దేవేందర్, ఉదయ్, లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రవీణ్, రాజు యదవ్, గణేష్, బబిత, గాయత్రి, కుసుమాగాంధీ, జ్యోతి యాదవ్ పాల్గొన్నారు.

రెండు రోజులు నీళ్లు బంద్

మొదటి పేజీ తరువాయి..

ఫౌండ్రీ, చిరాగ్ అలీ లేన్, అబిడ్స్, న్యూఎమ్మెల్యే క్వార్టర్స్, ఎల్ బిస్టేడియం, బిఆర్‌కె భవన్, బిర్లా మందిర్, హిందీనగర్, ఘోడేకాబ్ర్ ప్రాంతం, దోమల గూడ, గాంధీనగర్, ఎమ్మెల్యే కాలనీ, సయ్యద్‌నగర్, తట్టికానా, ఎన్‌బిటినగర్, నూర్‌నగర్‌లు ప్రభావిత ప్రాంతాల లిస్టులో ఉన్నాయి. ఆయా ఏరియాల ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

స్వేచ్ఛ సమానత్వానికి మహిళా సంఘాలు పోరాడాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పద్మ

నాంపల్లి, మార్చి 8 ప్రభాతవార్త : బాలికలు, మహిళలు దృఢత్వం, ధైర్యం, నాయకత్వం, న్యాయం సామర్థ్యాన్ని గ్రహించగలిగే భవిష్యత్తు కోసం పునరంకితం చేసుకోవాలని, మహిళా సంఘాలు స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడాలని, అవి స్ఫూర్తిదాయకం నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.పద్మ అన్నారు. శుక్రవారం ఇంక్విలాబ్ సేన మహిళా విభాగం ఆధ్వర్యంలో మహోన్నత భవిష్యత్తు కోసం మహిళలకు సాధికారత అనే నినాదంతో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పద్మ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళా కమ్యూనిటీలకు, దేశానికి, ప్రపంచానికి అమూల్యమైన సేవలందిస్తున్న మహిళామణులకు అభినందలు తెలిపారు. ప్రతీ స్త్రీ, బాలికను గౌరవం, సమానత్వంతో చేసే ప్రపంచాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికిందర్, రజని, జానీ, ఎంఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పర్మీషన్ ఇచ్చి.. పట్టించుకోరు

మొదటి పేజీ తరువాయి..

ఈఎస్టిమేషన్ ఆధారంగా విద్యుత్‌శాఖకు డీడీరూపంలో మొత్తాన్ని చెల్లిస్తారు. తర్వాత అధికారులు మరో తనిఖీ చేసి విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తారు. విద్యుత్ సరఫరా నిర్వాహణకోసం 10శాతం ఛార్జీలను వినియోగదారులనుంచి విద్యుత్‌శాఖ వసూలు చేస్తుంది. దీన్ని వసూలు చూస్తున్నందుకు విద్యుత్ తీగల పనితీరు పరి శీలిస్తూ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

వైభవంగా ధర్మ ధ్వజం ప్రతిష్టాపన మహోత్సవం

కంటోన్మెంట్, మార్చి 8 ప్రభాతవార్తః మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలో ప్రసిద్ధిగాంచిన పికెట్‌లోని ఒకే రాతి శిలతో 33 అడుగుల ఎత్తుతో నిర్మించిన శ్రీ పంచభూత భూమేశ్వరస్వామి ఆలయ గోపురంపై శుక్రవారం 18అడుగుల ఎత్తుగల ధర్మ ధ్వజం ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు, గురూజి, జెట్టి ఉమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ధర్వ ధ్వజం ప్రతిష్టాపన మహోత్సవ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం శ్రీ పంచభూత భూమేశ్వరస్వామి శివలింగాన్ని దర్శించుకున్నారు. నగరం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శివలింగానికి అభిషేకాలు జరిపారు. శివనామ స్మరణతో ఇక్కడి పరిసరాప్రాంతాలు మారుమోగాయి.

మహాశివరాత్రి వేడుకల్లో జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ, వసంతనగర్, కూకట్‌పల్లిలోని విశ్వనాథ స్వామి వారి ఆలయ సముదాయం కెపిహెచ్‌బి 6వ ఫేస్, బతుకమ్మకుంట ప్రాంగణం విజయదుర్గ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని జనసేన కూకట్‌పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎఐసిసి లీగల్ సెల్ జాతీయ కోర్డీనేటర్‌గా చల్లా దామోదర్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి 8,ప్రభాతవార్త: ఏఐసిసి లీగల్ సెల్ జాతీయ కోర్డీనేటర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది చల్లా దామోదర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు ఆయన నియమకాన్ని ఏఐసిసి జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వరి ప్రకటించారు. ఈసందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ కోఆర్డినేటర్‌గా తెలంగాణ -ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రేస్ పార్టీకి సంబంధించిన కేసులను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ చైర్మన్‌గా గతంలో దశాబ్ద కాలంగా తాను పనిచేయడం జరుగుతుందని ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం తాను అందించిన సేవలను గుర్తించి పదవి కల్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈపదవికి న్యాయం చేసి పార్టీ అధిష్టానం కల్పించిన అవకాశాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ఈపదవి వచ్చేందుకు సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి, పార్టీ జాతీయ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునా ఖర్గేలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మెజార్టీ స్థానాల్లో గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్ పేరుతో క్యాంపెయిన్

హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఇన్‌స్పైర్ ఇన్‌క్లూజన్"పేరుతో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించింది. ఈమేరకు శుక్రవారం హృదయాన్ని హత్తుకునే వీడియో సిరీస్‌తో వేడుకలను జరుపుకుంది. ఈఆకర్షనీయమైన సిరీస్‌లో భాగంగా 6ఎపిసోడ్‌లతో కలుపుకుని మహిళా శక్తిని ప్రదర్శించింది. ముఖ్యంగా సాధికారత, అంగీకారం, చేరిక, అనుసంధానం, ప్రమేయం వంటి ప్రధాన అంశాలను ప్రదర్శించింది. ఈసందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండేజ్ మాట్లాడుతూ "ఇన్‌స్పైడర్ ఇన్‌క్లూజన్ "అనే వినూత్న ప్రచారం ఫెర్నాండేజ్ ఫౌండేషన్ యొక్క ప్రామాణిక విలువలను ప్రతిధ్వనిస్తుందన్నారు. ఇది సమాజంలోని అన్ని అంశాలలో సమానత్వం, సాధికారత, సమగ్రతను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంటుందన్నారు. ప్రతిస్త్రీకి అధికారం, అనువైన ప్రపంచాన్ని సృష్టించేందుకు ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం దృఢంగా ఉంటుంది

గచ్చిబౌలి, మార్చి 8 ప్రభాతవార్త: నేటి సమాజంలో మహిళలు దృఢంగా ఉంటేనే సమాజం దృఢంగా ఉంటుందని సినీనటి కుషితా కల్లపు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొండాపూర్‌లోని అపోలో క్రెడిల్‌లో 'స్ట్రాంగ్ ఉమెన్ - స్ట్రాంగ్ భారత్' కార్యక్రమానికి కుషితా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుషిత మాట్లాడుతూ మహిళలు కుటుంబం కోసం ఎంత జాగ్రత్తగా ఉంటారో తమ ఆరోగ్యం మీద అంతే జాగ్రత్త చూపాలని సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, ప్రతి రోజు కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలన్నారు. వైద్య పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సుధామాధురి మాట్లాడుతూ ఒక కుటుంబం సంతోషంగా ఉండాలంటే మహిళలు ఆరోగ్యంగా ఉండడం కీలకమన్నారు. డాక్టర్ వంగల్లు పద్మిని శిల్ప మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ ఇన్‌స్పైర్ ఇక్లూజన్ అని అన్నారు. ఆరోగ్యకరమైన మహిళలు ఆరోగ్యకరమైన కుటుంబాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. అరోగ్యం విషయంలో లింగ అంతరం ఉందని, ఈ అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేతా సికార్వార్, డాక్టర్ హారికా రెడ్డి, డాక్టర్ నందిని తదితరులు పాల్గొన్నారు.

భకిశ్రద్ధలతో ప్రారంభమైన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి అఖండ జ్యోతి యాత్ర

వందలాది మంది ఎదురేగి స్వాగతం

పూజలు నిర్వహిస్తున్న రాఘవేంద్రరావు,ఎస్.వెంకటరెడ్డి తదితరులు

చిక్కడపల్లి, మార్చి 8 ప్రభాతవార్త: శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్రకు హైదరాబాద్ నగర ప్రజలు భక్తిశ్రద్ధలతో మంగళహారతులతో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బర్కత్‌పుర నుంచి ప్రారంభమైన ఈ యాత్ర ఈ నెల 11న యాదగిరిగుట్టకు చేరుకున్న అనంతరం అక్కడ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. శుక్రవారంచిక్కడపల్లి ప్రధాన రహదారికి అఖండ జ్యోతి యాత్ర చేరుకోగానే వందలాదిమంది భక్తులు రథానికి ఎదురేగి జయజయ ధ్వానాలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, వ్యాపారవేత్త ఎన్ఆర్.రాఘవేంద్రరావు, తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, యాత్ర కమిటీ చైర్మన్ ఎస్.వెంకటరెడ్డిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.యాత్ర కమిటీ చైర్మన్ ఎస్.వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యంతభక్తిశ్రద్ధలతో అఖండ జ్యోతి యాత్ర ప్రారంభమైందని, ఈ యాత్ర 11న యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి సన్నిదికిచేరుకుంటుందని, అనంతరం అక్కడ బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గురురాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అనీల్ కుమార్ యాదవ్‌కు అభినందనలు తెలిపిన ఓబిసి మోహన్

కంటోన్మెంట్, మార్చి 8 ప్రభాతవార్త: సికింద్రాబాద్ నార్త్ లాలాగూడకు చెందిన కాంగ్రెస్ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు అనీల్ కుమార్ యాదవ్‌కు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు వెంకటేశ్ యాదవ్, రజాక్, సుందర్‌రాజన్ పాల్గొన్నారు.

సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం

మహిళలను సన్మానించిన ఇన్స్‌పెక్టర్ ఎ.పురేందర్‌రెడ్డి

సంజీవరెడ్డినగర్, మార్చి 8 ప్రభాతవార్త: సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసేటువంటి మహిళా సిబ్బందికి శుక్రవారం మహోళా దినోత్సవం సందర్భంగా ఇన్స్‌పెక్టర్ ఎ.పురేందర్ రెడ్డి మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనులు తెరిచిన క్షణం నుంచి బంధాల కోసం బాధ్యతగా కుటుంబం కోసం అందర్నీ కనుపాపల తలచి ఆత్మీయతను పంచి తనవారి కోసం అహర్నిశలు కష్టించి వారిని సహించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే అమ్మగా, సోదరిగా, భార్యగా, అమ్మమ్మగా ఎన్నో రూపాలలో ప్రేమను పంచే ఆడవాళ్ళకి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్‌పెక్టర్ కృష్ణగౌడ్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని డిడికాలనీలో ఓజన్ తేజో యోగా ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళలు

రామక్రిష్ణనగర్ హరిహర క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు

సైబరాబాద్ ప్రతినిధి, మార్చి 8 ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మధీనగూడ రామక్రిష్ణనగర్‌లో గల హరిహర క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హరిహర క్షేత్రంలోని ఉమామహేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మద్య శివరాత్రి ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించగా, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం లింగోద్భావ పూజా కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించారు. అనంతరం మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం భక్తుల జయజయద్వానాల మద్య, వేద పండితుల మంత్రోచ్చరణలతో ఉమామహేశ్వర స్వామి కళ్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని ఉపవాస దీక్షను విరమించారు. రాత్రి భక్తుల జాగరణ కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

కండ్లకోయ సభకు భారీగా తరలిరండి : కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్, మార్చి 8, ప్రభాతవార్త : నేడు మేడ్చల్ కండ్లకోయలో నూతనంగా నిర్మించబోతున్న ఐటీ పార్క్ శంకుస్థాపన, భారీ బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హన్మంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి, మైనంపల్లి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, మేడ్చల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌ల సమక్షంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు

అడ్డగుట్ట, మార్చి 8 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదిన్నా పురస్కరించుకొని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. ఈ వేడుకలకు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ఈఓ అరుణ కుమారి, ధర్మకర్తలు వేణుగోపాల్ చారి, చొల్లేటి రమేశ్,జి.భాస్కర్, నర్సింగరావ్, ప్రధాన అర్చకులు టీ.రాజేశ్వర శర్మ,దేవుల పల్లి శ్రీను పాల్గొన్నారు.

సతీ సమేతంగా కొలను శ్రీనివాస్‌రెడ్డి పూజలు

నిజాంపేట్, మార్చి 8, ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలను శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం నిజాంపేట్‌లోని సుప్రసిద్ధ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తగా సతీసమేతంగా తేజ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి లింగరూపంలో కొలువు తీరిన ఆ పరమ శివుడికి పంచామృతాలతో చందన, కుంకుమ, విభూది, మారేడు దళాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అలాగే కనకదుర్గమ్మ వారి దేవాలయంలో ఆలయ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ఇరువురు అమ్మవారికి పట్టు చీర, ఒడిబియ్యం సమర్పించి, కుంకుమార్చన చేశారు.

IN THE COURT OF III ADDL. JUNIOR CIVIL JUDGE CUM III ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALAKJGIRI DISTRICT: AT MALKAJGIRI
O.S. NO: 173/2024

Between:-
Smt. K. Mahalakshmi & 2 others ....Plaintiffs
AND
1. The Tahsildar, Alwal Mandal, Medchal-Malakjgiri District.
2. All Concerned .....Defendants

To
ALL concerned
Sirs/Madam,
The General public are informed that Plaintiffs have filed the above suit seeking a Declaration declaring them as Legal Heirs of **LATE Kancherla Lakshmana Swamy.** The matter stands posted to 20.03.2024. If any

మహా శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మారుమ్రోగిన ఆలయాలు

వీరన్నగుట్టలో పూజలు చేస్తున్న ఈటెల రాజేందర్, కొప్పుల నర్సింహారెడ్డి

హయత్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్, మన్సూరాబాద్‌డివిజన్లు, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని ఆలయాలు 'ఓం నమ:శివాయ హరహర మహాదేవ శంభో శంకర' అంటూ శివనామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు వెళ్లి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. సాయంత్రం సూర్యాస్తమయ సమయానికి ఆలయాలకు వెళ్లిన భక్తులు కొబ్బరినీరు, కర్జూర పళ్లతో ఉపవాస దీక్షలు విడిచారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ప్రాంతంలోని వీరన్నగుట్టలోని ప్రాచీన భద్రకాళి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెలరాజేందర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పురాతన రామలింగేశ్వర ఆలయానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. దేవాదాయశాఖ సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పరిచి ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో పెద్దఆలయంగా తీర్చిదిద్దడానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. హయత్‌నగర్ పాతరోడ్డులోని పురాతన రామలింగేశ్వర ఆలయంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పూజలు నిర్వహించారు.

శివగంగ ఆలయంలో తీగల ప్రత్యేక పూజలు

అభిషేకాలు చేస్తున్న తీగల కృష్ణారెడ్డి, అనితా హరినాథ్‌రెడ్డిలు

సరూర్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డిజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డిలు ప్రముఖ మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పూర్ణకుంభ స్వాగతం లభించింది. శివరాత్రి సందర్భంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలకు హాజరైన వారు శివలింగానికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించారు. పూజల తర్వాత పూజారు లు వారికి ఆశీర్వచనం చేశారు. అనంతరం ఘట్టుపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో తీగల కృష్ణారెడ్డి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అల్మాస్‌గూడ మాజీ పోలీస్‌పటేల్ చప్పిడి సంతోష్‌రెడ్డి, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ కుంచ నాగేందర్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సిద్దాల బాలప్ప, దూడల సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

స్వామి వారిని అర్ధనారీశ్వరుడిగా అలంకరించిన దృశ్యం

ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని పురాతన వెలుగుగుట్ట శ్రీ దుర్గా మల్లికార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో పలు పార్టీల నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణఅధికారి సహకారంతో ఆలయ కమిటి నేతలు గొరిగె మల్లేష్ దంపతులు, శ్యాంసుందర్, లక్ష్మి దంపతులు, కవిత తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా మహాగణపతిపూజ, మహాన్యాసం, పంచామృతాభిషేకం, మహారుద్రాభిషేకం, అర్చనలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం భక్తులకు సగ్గుబియ్యంతో పరమాన్నం, 200 లీటర్ల పాలు, పండ్లు ప్రసాదంగా అందజేశారు. ప్రతి ఏడాదిలాగే శ్రీ దుర్గా పరమేశ్వరుడిని అర్ధనారీశ్వరుడిగా అలంకరించారు. ఆలయ నిర్వహకులు భక్తులకు వివిధ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే వెలుగుగుట్ట శ్రీ దుర్గా మల్లికార్జునస్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అదే విధంగా ఉప్పల్‌లోని శివశంకర మహామ్మాయి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటి నేతలు యు.బల్వంతాచారి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి.

యాప్రాల్ నుండి కీసరగుట్టకు ప్రత్యేక బస్సు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

కీసరగుట్టకు బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యాప్రాల్ మల్లన్న స్వామి గుడి నుండి కీసరగుట్టకు ప్రత్యేక బస్సులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి నాడు ఉపవాస దీక్షను ముగించుకొని జాగారం చేయడానికి కీసర గుట్టకు నగరం నుండి వేల మంది వెళ్ళడం జరుగుతుందన్నారు. ఎంతో పవిత్రమైన క్షేత్రమైన కీసర గుట్ట మహాశివ రాత్రి నాడు శివ నామస్మరణతో మారుమోగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి, నాయకులు జికె హన్మంత్‌రావు, ఉపేందర్ రెడ్డి, మదుసూధన్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, హబ్సిగూడ, చిలుకానగర్, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లోని మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలు ప్రాంతాల్లోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. రామంతాపూర్‌లోని పురాతన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వెల్లంకి నరేందర్ ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి జరిగిన స్వామి వారి ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావ్, కక్కిరేణి చేతన, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి మాజీ చైర్మన్ ఎం.దయాకర్‌రెడ్డి, అర్చకులు మోత్కూరి శేఖర్‌బాబుశర్మ తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. పలువురు నేతలు ఆలయాన్ని సందర్శించి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా ఆలయాలను రంగు రంగు విద్యుత్ దీపాలతో అలకరించారు. పలు ఆలయాల వద్ద భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామంతాపూర్ మార్కడేయస్వామి దేవాలయంలో ఘనంగా పూజలు జరిగాయి. రమాసహిత సత్యనారాయణ దేవాలయంలో ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు.

చిలుకానగర్‌లో...

చిలుకానగర్ శివాలయంలో మహాశివరా త్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటి అధ్యక్షుడు దాసరి కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ కమిటి నేతలు బూర్గుల రమేష్‌గౌడ్, కొంపల్లి బాలరాజు, జెల్లి మోహన్, గోనె అంజయ్య, ముక్కాల రామకృష్ణ, ఆర్.బలరాం, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, బుచ్చి. టి.ఉమేష్‌సింగ్, బూర్గుల వేణుగౌడ్, పిట్టల నరేష్ ముదిరాజ్, అశోక్‌చారి, శ్రీనివాస్, రాజయ్యచారి, గౌరయ్య, దశరథ్, పిట్టల శ్రీరాములు, పి.నరసింహా, సురేష్‌రెడ్డి, వినయ్, మారుతీకుమార్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సం ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామి వారికి చిలుకానగర్ పురవీధుల మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటి అధ్యక్షుడు బూర్గుల రమేష్‌గౌడ్ తెలిపారు. ఉప్పల్ బ్యాంక్‌కాలనీ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

మిని శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం

ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో మహాశివరాత్రి సందర్భంగా యంపీ దియేటర్‌లో సిద్ధ నాట్య కళా సమితి సుదామాల, వాణి రమణ, రేణక, చంద్రశేఖర్, నళిని, రమణ, భరణి, శ్రీలత ఆధ్వర్యంలో నాట్యంజలి కార్యక్రమం నిర్వహించారు. డా.శ్రీనివాస వరప్రసాద్, మంజుల, సౌందర్య, శృతి, సంధ్యారాణి, సత్యరేఖ, సంధ్య శిష్య బృందం గణపతి, భో శంభో, నాగేంద్ర హారయా, జయజయ వైష్టవి, దుర్గే రామాయణ శబ్దం, కృష్ణకలయ సఖి, శివతాండవ స్రోత్రం, తిల్లాన, అయిగిరినందిని, తదితర అంశాలను డా.అనంతలక్ష్మి, పద్మావతి, విచ్చేసి కళాకారులు, గురువులను సత్కరించారు.

ఘనంగా శ్రీ లక్ష్మినారాయణస్వామి అఖండ జ్యోతి యాత్ర

స్వాగతం పలుకుతున్న మేకల సుధాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు

ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త : శ్రీ లక్ష్మినారాయణస్వామి అఖండ జ్యోతి యాత్రకు ఉప్పల్ చౌరస్తాలో పలువురు నేతలు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ లక్ష్మినారాయణస్వామి రథోత్సవం కమిటి నాయకులు, మాజీ పిపిసి కార్యదర్శి మేకల సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మేకల రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమానికి పలువురు పార్టీల నేతలు, పుర ప్రముఖులు పాల్గొని స్వామి వారి రథానికి ఘనంగా స్వాగతం పలికారు. ఉప్పల్ చౌరస్తా నుంచి బస్టాండ్ వరకు నిర్వహించిన అఖండ జ్యోతి ర్యాలీకి పలువురు ఘనంగా స్వాగతం పలికారు. మహాశివరాత్రి సందర్భంగా చిక్కడిపల్లి నుంచి ప్రారంభం అయ్యే ఈ రథ యాత్ర యాదగిరిగుట్ట వరకు చేరుకుంటుందని ఉత్సవ కమిటి నేతలు తెలిపారు. ప్రతిగ్రామంలో ప్రజలు రథోత్సవానికి ఘనంగా స్వాగతం పలుకుతారని తెలిపారు. అనంతరం యాదగిరిగుట్టలో స్వామి వారిని దర్శించుకుం టామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌శెట్టి, రవిసింగ్, లక్ష్మన్‌రావు, హీరాలాల్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

గౌరీ నీలకంఠేశ్వర ఆలయంలో శివరాత్రి పూజలు

సరూర్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శుక్రవారం శివరాత్రి పర్వదిన పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి ఆలయంలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా కొత్తపేట డివిజన్ శివగంగా కాలనీ శివాలయాన్ని మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్, కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సందర్శించి పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం (ఎల్.బి.నగర్, ప్రభాతవార్త)

విశ్వజ్యోతి హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ ఉత్సవాలు

వనస్థలిపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : హస్తినాపురం డివిజన్ ఓంకార్‌నగర్‌లోని విశ్వజ్యోతి హై స్కూల్‌లో వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ బానోత్ సుజాతనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు రావాలంటే క్రమశిక్షణతో మెలగాలని, ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. పిల్లలు చదువుతోపాటు ఆటల్లో పాల్గొనాలని పేరొ న్నారు. విశ్వజ్యోతి హైస్కూల్ యాజమాన్యం రాబోయే తరాలకు మంచి విద్యను అందిస్తూ దేశానికి ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్దాలని వివిధ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఎదిగే విధంగా మలచాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

రావినారాయణరెడ్డి కాలనీలో మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలు

హయత్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త: ప్రపంచంలో స్త్రీశక్తి అమోఘమైనదని... పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు ఎదుగుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా నిత్యం ఎదోఒక చోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళల పట్ల వివక్షను రూపుమాపడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయడం ద్వారా కొంతమేరకైనా వారి పట్ల వివక్ష తగ్గుతుందని...ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ రావినారాయణరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కాటిఅరుణ, వట్టినవనీత, లీలమ్మ, కె.సరిత, శ్రీదేవి, పార్టీ మండల కమిటీ కార్యదర్శి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సబితా ఇంద్రారెడ్డి శివరాత్రి అభిషేకాలు

కౌశిక్‌రెడ్డితో కలిసి అభిషేకం చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రక మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వ స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు హాజరైన ఆమె తన తనయుడు పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డితో కలిసి శివలింగానికి వివిధ రకాల అభిషేకాలను నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆమెకు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అభిషేకాల అనంతరం ఆమె వేద పండితులు ఆశీర్వచనం చేశారు. మహేశ్వరంలో పూజల తర్వాత సబితారెడ్డి ఘట్టుపల్లి, తుక్కుగూడ మంఖాల్ ప్రాంతాల్లోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సరూర్‌నగర్ మాజీ ఎంపిపి సిద్దాల లావణ్య బీరప్ప, సుర్వి లత శేఖర్‌గౌడ్, మమతలతో పాటు మహేశ్వరం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

వేడుకలు నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ తదితరులు

మలక్‌పేట, మార్చి 8 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ పేర్కొన్నారు. మూసారాంబాగ్‌లోని పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో, పట్టుదలతో ముందడుగు వేయాలన్నారు. మహిళలు సమాజంలో స్వయంశక్తితో ఎదగాలన్నారు. మహిళలకు అండుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్త సమాజం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ

పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ గణేష్ దేవాలయంలో వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమంలో బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంపనా వెంకటేశ్వర్లు, సోమయాజులు, సిహెచ్ విఆర్‌కె మూర్తి, జడ్జ్ కృష్ణమూర్తి, మంగపతిరావు, కృష్ణఆదిశేషు, చలపతి, యాదగిరి రావు, భావన శ్రీనివాస్, సత్యనారాయణ, వర్ధని, చేనేత మోర్చా కన్వీనర్ రఘురాంనేత, నాయకులు శంకరయ్యగౌడ్, జైపాల్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా కవిత, ఎమ్మెల్యే సబితారెడ్డిలకు శుభాకాంక్షలు

సరూర్‌నగర్, మార్చి 8 ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితలకు నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్ళు శుభాకాంక్షలు తెలిపారు. సరూర్‌నగర్ మాజీ ఎంపిపి, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, కార్పొరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్, మమతా ప్రవీణ్, మాజీ ఎంపిటిసి లలితా జగన్, జిల్లెలగూడ టెంపుల్ మాజీ ధర్మకర్త సుర్వి లత శేఖర్‌గౌడ్‌లతో పాటు తుమ్మల నిర్మలారెడ్డి, సునీతలు సబితారెడ్డి, కవితలకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల సేవలను గుర్తించి సన్మానం

రావినారాయణరెడ్డి కాలనీలో మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళలు

వనస్థలిపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో వారి అసోసియేషన్ సబ్యుల సమక్షంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి వారికి స్వీట్ బాక్స్‌లను అందజేసారు. కాలనీలోని కొంతమంది మహిళలను వారి సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సబ్యులు రాజేందర్‌రెడ్డి, నాగరాజ్, వేణుగోపాల్, రామ్మోహన్, ప్రభాకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త తెలుగు దిన పత్రిక సియండి గిరీష్‌కుమార్ సంఘీ జన్మదినం సందర్భంగా వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్‌గుప్త సంఘీనగర్ కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం. (ప్రభాతవార్త, వనస్థలిపురం)

మలక్‌పేటలో ఘనంగా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

పూజలు నిర్వహిస్తున్న బస్వరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న బాబు సుదర్శన్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, రవికుమార్ తదితరులు

పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాసాచార్యులు, భక్తులు తదితరులు

మలక్‌పేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మలక్‌పేటలో ఘనంగా శివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడ్డిఅన్నారంలోని ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ ఛైర్మన్ లింగాల బసవరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల శ్రీనివాస్‌గౌడ్, హరిగౌడ్, ఉమారాణి, విక్రంగౌడ్, రాజేందర్‌గౌడ్ ఆలయ అర్చకులు శివశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్‌పేట హనుమాన్ ఆలయంలో.. ఓల్డ్ మలక్‌పేటలోని శ్రీ హనుమాన్ ఆలయంలో ఆలయ ఛైర్మన్ బాబు సుదర్శన్ ఆధ్వర్యంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌గౌడ్, నర్సింగ్, పెంటన్న, ధన్వంత్, వెంకటేష్, నర్సింహ్మారావు, కృష్ణ, రాకేష్, సంపత్ పంతులు పాల్గొన్నారు.

మల్లికార్జున ఆలయంలో.. ఓల్డ్ మలక్‌పేట శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చౌకి రవికుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు ప్రతే్యక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, కనకబోయిన రాజు, జ్ఞానేశ్వర్, అనిల్‌కుమార్, రాజేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

హరిహరక్షేత్రంలో... మలక్‌పేట పల్టాన్‌లోని హరిహరక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయఛైర్మన్ సూగూరు రమేష్, ఇఓ మార్తండరావు, ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, చంద్రశేఖరశర్మ, సబ్యులు శెట్టి విజయ్‌కుమార్, శ్రీహరి, సత్యేందర్, రమేష్, రేణుఅగర్వాల్, పారిజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.